విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 27, మార్చి 2024

అందుబాటులోకి వెహికల్ అండర్ పాస్

విశాలాంధ్ర బ్యూరో, అనంతపురం: అనంతపురం నగరంలోని టవర్ క్లాక్ వద్ద నిర్మించిన ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం వేగవంతంగా చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన విషయం తదితమే. నగరం నడిబొడ్డున ట్రాఫిక్ సమస్యను మరింత తగ్గించాల సదుద్దేశంతో అంతర్గత రహదారిని సైతం వేగవంతంగా నిర్మించేసి, అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా నగర మేయర్ వసీం అంతర్గత రహదారిలో ఆనందంగా నడుస్తూ వెళ్లారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సీఎం జగన్మోహన్ రెడ్డి సహకారంతో, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రత్యేక చొరవతో అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గంలో రూ.1000 కోట్లకు పైగా నిధులతో ప్రధాన రహదారులతో పాటు, అంతర్గత రోడ్లు, డ్రైనేజ్ లను నిర్మించారు. అందులో భాగంగా టవర్ క్లాక్ వద్ద నిర్మించిన ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ నగరనికే అందం తెచ్చిందని, దానిని మరింత అభివృద్ధి చేస్తూ గత కొన్ని రోజులుగా చేపట్టిన వెహికల్ అండర్ పాస్ పనులు కూడా అనతి కాలంలోనే పూర్తి చేసి నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడం పట్ల నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ అండర్ పాస్ మూలంగా 1-5 రోడ్స్,లక్ష్మీనగర్, కొవ్వూరు నగర్, రామ్ నగర్, రహమత్ నగర్ వాసులకు ప్రయాణం సులభమైనదని చెప్పారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ను మరోసారి ముఖ్యమంత్రిని, అనంత వెంకటరామిరెడ్డి ను మరోసారి ఎమ్మెల్యే గా ఎన్నుకుని అనంతపురం నగరాన్ని ప్రజా సంక్షేమ పాలనతోపాటు మరింత అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వర్ఫ్ బోర్డ్ అధ్యక్షులు కాఘజ్ గర్ రిజ్వాన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫయాజ్, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైఫుల్లా బేగ్, కార్పొరేటర్లు ఇషాక్, రహంతుల్లా, కో ఆప్షన్ సభ్యుడు శంశుద్దీన్, నాయకులు గుల్జార్ పేట్ ఖాజా, దాదా ఖలందర్, దాదు, వేముల నదీమ్, మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో తాగునీటి ఎద్దడి రాకూడదు

- జిల్లా, మున్సిపల్ స్థాయిలో కమాండ్ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలి
- నీటి వృధాపై ప్రజలకు అవగాహన కల్పించాలి...
- సేవ్ వాటర్ క్యాంపెయిన్ చేపట్టాలి
- కలెక్టర్ ఎం.గౌతమి

విశాలాంధ్ర, అనంతపురం బ్యూరో : జిల్లాలో వేసవికాలంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవా లని కలెక్టర్ ఎం.గౌతమి అధికారులను ఆదేశిం చారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వేసవిలో తాగునీటి సరఫరా కార్యాచరణ ప్రణాళిక రూప కల్పనపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వ హించారు. కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం లో తాగునీటి ఎద్దడి నివారణకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని, అడిగిన వెంటనే నిధులు ఇవ్వడం జరుగుతుందని, ఎక్క డా నీటి ఎద్దడి ఎదురుకాకుండా చర్యలు చేపట్టా లన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు సంబంధించి ఎలాంటి పరిస్థితి ఎదురైనా నిత్యం అప్రమత్తంగా ఉంటూ సమ స్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. తాగు నీటి పనులు ఏవి పెండింగ్ ఉంచరాదని, మం జూరైన పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయా లన్నారు. అనంతపురం, గుంతకల్లు, తాడిపత్రి, రాయదుర్గం, గుత్తి, కళ్యాణదుర్గం మున్సిపా లిటీల పరిధిలో, రాయదుర్గం ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించి నీటి సరఫరా చేయా లన్నారు. ఆయా మండలాల పరిధిలో అవసర మైన చోట చేతిపంపుల మరమ్మత్తులు చేపట్టా లని, గ్రామ పంచాయతీలలో అమలవుతున్న ఎస్.వి.ఎస్, ఎం.పి.డబ్ల్యూ.ఎస్, ఎం.వి.ఎస్, తదితర స్కీంల నిర్వహణకు సంబంధించి మర మ్మతులను వెంటనే చేపట్టాలన్నారు. ఎక్కడైనా నీటి సరఫరా జరగకపోతే ట్యాంకర్ల ద్వారా నీటి ని సరఫరా చేసేందుకు ముందుగానే ప్రణాళి కలు సిద్ధం చేసుకోవాలన్నారు. జల్ జీవన్ మిషన్ కింద చేపడుతున్న పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు

తాగునీటి సమస్యలపై జిల్లా కేంద్రంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. అన్ని మున్సిపాలిటీలలో కూడా కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలన్నారు.

9 మంది గ్రామ వాలంటర్లు తొలగింపు

విశాలాంధ్ర, బొమ్మనహాళ్ : బొమ్మనహాల్ మండలం దర్గాహొన్నూరు గ్రామ సచివాలయం పరిధిలోని ఉన్న 33 మంది వాలెంటర్లలో 9మందిని తొలగించినట్లు మంగళవారం విలేకరులకు పంచాయతీ కార్యదర్శి కుళాయి నాయుడు తెలిపారు. సోమవారం వైసిపి అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తనయుడు విశ్వనాథరెడ్డి వెంట కొందరు వాలంటీర్లు ఇంటింటికీ తిరుగుతూ మెట్టు గోవిందరెడ్డి తరఫున ప్రచారం చేయడంపై ఆరోపణలు రావడంతో అధికారులు ప్రచారం లో పాల్గొన్న వారిని తొలగించినట్లు తెలిపారు. సచివాలయం 1. పరిధిలో 6 మంది సచివాలయం 2 పరిధిలో ముగ్గురిని తొలగించినట్లు చెప్పారు.

గృహాలపై రాజకీయ పార్టీ నాయకుల ఫోటోలు తొలగింపు

విశాలాంధ్ర-తాడిపత్రి: సార్వత్రిక, శాసనసభ ఎన్నికల సందర్భం గా ఎన్నికల నియమాలు ప్రతి పార్టీ నాయకులు, అధికారులు తప్పక పాటించాలి. అందులో భాగంగా పట్టణంలోని పలు కాలనీలలో గృహాలపై ఉన్న ఫోటో ఫ్లెక్సీలను తొలగించాలని ఎన్నికల అధికారి రాంభూపాల్ రెడ్డి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బందిని మంగళవారం ఆదేశించారు. దీంతో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి మహబూబ్ బాషా ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది రామాంజనేయులు, గోపాలు, యాసీన్‌లు ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం గృహాల పై ఉన్న నాయకుల ఫ్లెక్సీ ఫోటోలను ఇంటింటికి తిరుగుతూ గృహాలపై ఉన్న నాయకుల ఫోటోలు ఫ్లెక్సీలను తొలగించారు.

చేనేత కార్మికుడు సుబ్బారావు కుటుంబం ఆత్మహత్యకు టీడీపీనే కారణం

- వైసీపీ చేనేత విభాగం నాయకులు

విశాలాంధ్ర, ఉరవకొండ: అన్నమయ్య జిల్లా మాధవవరం గ్రామంలో చేనేత కార్మికుడు సుబ్బారావు తన కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకోవడం అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన అన్యాయం, మోసం కారణంగానే జరిగిందని వైస్సార్సీపీ చేనేత విభాగం నాయకులు స్పష్టం చేశారు. ఈ ఆత్మహత్యల ఘటన తమను తీవ్రంగా కలిచి వేసిందన్నారు. మాధవవరం గ్రామంలో చేనేత కార్మికుడు సుబ్బారావు కుటుంబం ఆత్మహత్యపై ఉరవకొండ తెలుగుదేశం పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్న నేపథ్యంలో మంగళవారం ఉరవకొండ వైస్సార్సీపీ కార్యాలయంలో ఆ విభాగం నేతలు చందా చంద్రమ్మ, చంగల మహేష్, ఎంసి నాగభూషణం, మిడతలు చంద్రమౌళీ, కొత్తపల్లి హరి, గట్టు ఎర్రిస్వామి, నిమ్మల వెంకట రమణ విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ నాయకుల దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు.

పెండింగ్ జీతాలు చెల్లించాలి..

విశాలాంధ్ర, ఉరవకొండ : పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల జీతాన్ని తక్షణమే మంజూరు చేయాలని కోరుతూ ఉరవకొండ ఆర్డబ్ల్యూఎస్ పరిధిలో పనిచేస్తున్న 22 మంది కాంట్రాక్ట్ కార్మికులు మంగళవారం ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయంలో కార్మికులు డీఈ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న నాలుగు నెలల జీతంతో పాటు 25 నెలలుగా చెల్లించాల్సిన ఈపీఎఫ్ చెల్లించాలని ఈఎస్ఐ ప్రమాద బీమా కల్పించాలని, కాంటాక్ట్ కార్మికులను ఆప్కాస్‌లో విలీనం చేయాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలన్నారు. కార్మికులకు జీతాలు పెంచి చెల్లిస్తా మని ఈఈ హామీ ఇచ్చారని వాటిని అమలు చేయాలని పేర్కొన్నారు. నెలనెలా జీతాలు సక్రమంగా రాకపోవడం వల్ల విద్యార్థులు ఫీజులు ఇంటి అద్దెలు చెల్లించలేక ఇబ్బందులకు గురవుతున్నామని తమ న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో కాంటాక్ట్ కార్మికులు శ్రీనివాసులు, మల్లికార్జున, కేశవ్ పాల్గొన్నారు.

అనుమతులు పొందేందుకై సువిధా పోర్టల్ వినియోగించుకోవాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా

విశాలాంధ్ర బ్యూరో, అనంతపురం: రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోనున్న నేపథ్యం లో రాజకీయ పార్టీలు, వారి ప్రతినిధులు నిర్వ హించే సభలు, సమావే శాలు, ర్యాలీలు, ఊరేగింపులు, ఇంటింటి ప్రచారం, కరపత్రాల పంపిణీ తదితర ప్రచార కార్యక్ర మాలకు ముందస్తు అనుమతి పొందేందుకై సువిధా పోర్టలును వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. మంగళవారం ఆయన వీసీ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇందుకై 48 గంటలకు ముందుగానే సువిధా యాప్ ద్వారా లేదా నేరుగా సంబందిత రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లోనే అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆన్‌లైన్ నామినే షన్లు, అఫిడవిట్‌లను దాఖలు చేసేందుకు, ముందస్తు అనుమతులు మంజూరుకై ఆన్లైన్ దరఖాస్తు చేసుకునేం దుకు సుధా పోర్టల్‌ను ఈసీఐ డిజైన్ చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తనా నియ మావళి అమలులోనున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు, వారి ప్రతినిధులు అనుసరించాల్సిన విధి విధానాలు , ముందస్తుగా తీసుకోవాల్సిన అనుమతులను వివరించేం దుకు గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధు లతో రాష్ట్ర సచివాలయంలో ఆయన అధ్యక్షతన సమావేశం జరుగుచున్నది. అదనపు సీఈవో ఎమ్.ఎన్. హరెంధిర ప్రసాద్‌తో పాటు ఆమ్ ఆద్మీ పార్టీ, బహుజన సమాజ్ పార్టీ, బీజేపీ, సిపిఐ(మార్క్సిస్టు), ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, నేషనల్ పీపుల్స్ పార్టీ, టీడీపీ, వైసీపీ తదితర పార్టీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు

జగన్‌ను ఓడించడానికి లక్ష కారణాలు ఉన్నాయి

85శాతం హామీలను నెరవేర్చలేదు -మాజీ మంత్రి పరిటాల సునీత ..

విశాలాంధ్ర-రాప్తాడు : ఆంధ్రప్రదేశ్ ప్రజలు సీఎం జగన్ ను ఓడించడానికి లక్ష కారణాలు ఉన్నాయని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఆయన ఐదేళ్ల పాలనలో ఏ వర్గానికి మంచి చేయలేదని విమర్శలు గుప్పించారు. అనంతపురం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్ ఇచ్చిన హామీల్లో 85 శాతం నెరవేర్చలేదన్నారు. 99 శాతం హామీలు నెరవేర్చానని అబద్ధాలు చెబుతున్నారని విమర్శలు చేశారు. మద్యపాన నిషేధంపై మాట తప్పడమే కాకుండా అదే మద్యాన్ని ఆదాయ వనరుగా మార్చుకుని... రాష్ట్ర ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడారని విమర్శలు చేశారు. లక్షలాది మందిని రాష్ట్రంలో అనారోగ్యం పాలు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. కరెంటు రేట్లు పూర్తిగా తగ్గిస్తానన్న హామీపై మాట తప్పి మడమ తిప్పాడని.. 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి.. 64 వేల కోట్లు భారం మోపాడన్నారు. 2.30 లక్షల ఉద్యోగాల భర్తీపై మాట తప్పాడని..మెగా డిఎస్సీ అని దగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశాడన్నారు. ప్రతి జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని హామీ ఇచ్చి.. జాబ్‌లెస్ క్యాలెం డర్ విడుదల చేశారన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో ఇసుక దోపిడీకి పాల్పడుతూ సామాన్యులకు ఇసుక లేకుండా చేశా రన్నారు. దీని ద్వారా భవన నిర్మాణ కార్మికులపై కూడా తీవ్ర ప్రభావం పడిందన్నారు. 25 లక్షల ఇళ్ల నిర్మాణంపై మాట తప్పాడన్నారు. ఇక రైతుల విషయంలో జగన్ చేసిన అన్యా యానికి కోలుకోలేకుండా పోతున్నారని విమర్శలు చేశారు.

మేము సిద్ధం యాత్రను విజయవంతం చేయండి..

విశాలాంధ్ర బ్యూరో అనంతపురం: సీఎం జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 27 నుండి నిర్వహించనున్న 'మేము సిద్ధం' బస్సు యాత్రను విజయవంతం చేయాలని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. వైసీపీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు నరేంద్రనాథ్ రెడ్డి, అర్బన్ నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడు గోళ్ళ శ్రావణ్ రెడ్డిలు 'మేము సిద్ధం' బస్సు యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేత విడుదల చేయించారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లా డుతూ.. రానున్న ఎన్నికల్లో 175కు 175 అసెంబ్లీ స్థానాలు విజయమే లక్ష్యంగా చేపట్టనున్న మేము సిద్ధం బస్సు యాత్రలో ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని, రానున్న ఎన్నికల్లో వైయస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు చింత సోమశేఖర్ రెడ్డి, జేసీఎస్ జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆలుమూరు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, మహిళ విభాగం అధ్యక్షురాలు కృష్ణవేణి, కార్పొరేటర్ బాలాంజినేయులు పాల్గొన్నారు.

ఈనెల 28న రాప్తాడుకు చంద్రబాబు

- రాప్తాడు ప్రజాగళం సభను విజయవంతం చేద్దాం - మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపు

చంద్రబాబు ప్రజాగళం ఏర్పాట్లను మాజీ మంత్రి పరిటాల సునీత, నాయకులు

విశాలాంధ్ర-రాప్తాడు : నియోజకవర్గ కేంద్రం రాప్తాడులో ఈనెల 28వ తేదీన ఉదయం 10గంటలకు జరగనున్న చంద్రబాబు ప్రజాగళం సభను విజయవంతం చేద్దామని మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్, రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ ముఖ్యులు పరిశీలించారు. చంద్రబాబు నిర్వహించనున్న రోడ్ షో, పబ్లిక్ మీటింగ్ కు సంబంధించిన అంశాల గురించి చర్చించారు. అనంతరం తన క్యాంపు కార్యాలయంలో టీడీపీ నాయకులతో పరిటాల సునీత సమావేశమయ్యారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు నియోజకవర్గానికి వస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు జనం వచ్చేలా నాయకులు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. రేపు ఉదయం 10గంటలకు రాప్తాడు బస్టాండ్ సర్కిల్లో చంద్రబాబు రోడ్ షో, పబ్లిక్ మీటింగ్ ఉంటుందన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు ఎక్కడికి వెళ్లినా.. ప్రజా స్పందన భారీగా ఉందని... ఈ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోందని అన్నారు. చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని అన్నారు. రాప్తాడులో కూడా అన్ని ప్రాంతాల కంటే ఎక్కువగా జనం తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఎర్రితాత ఆలయంలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పూజలు..

విశాలాంధ్ర, ఉరవకొండ : ఉరవకొండ మండలం వై.రాంపురం గ్రామంలో ఎర్రితాత దేవాల యంలో మంగళవారం ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎర్రితాత రథోత్సవ కార్యక్రమాలలో భాగంగా ఆయన ప్రత్యేక పూజలను నిర్వహించారు.

అంజలి మరణంపై అనుమానాస్పద మృతి కేసు నమోదు

- ఖననం చేసిన మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించేందుకు పోలీసుల చర్యలు

విశాలాంధ్ర బ్యూరో, అనంతపురం : అంజలి మరణంపై పోలీసులు .అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈనెల 23వ తేదీన అంజలిని బేల్దారి పనుల కోసం ఉదయం 9 గంటలకు ఆటోలో తీసికెళ్లిన బాలు అనే బేల్దారి తిరిగి అదేరోజు రాత్రి 8 గంటలకు కొందరు స్థానిక షికారి కాలనీలో ఉన్న ఇంటి వద్ద వదలి వెళ్లినట్లు చెబుతున్న ఆమె కుటుంబ సభ్యులు ఆ తర్వాత... అదే రోజు రాత్రి 11:30 గంటల సమయంలో అంజలి, ఆమె భర్త రాజు తీవ్రంగా గొడవ పడినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఆ మరుసటి రోజు తెల్లవారు జామున 5 గంటలకు ఆమె చనిపోయిందని... అదే రోజు సాయి ట్రస్టు ఆధ్వర్యంలో ఆమె మృతదేహానికి అంత్యక్రియలులో భాగంగా ఖననం చేశారని కుటుంబ సభ్యులు సి.ఐకు వివరించారు... అన్ని కోణాల్లో విచారించి చట్టపరంగా చర్యలు చేపట్టనున్నామని సి.ఐ తెలిపారు. ఖననం చేసిన మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించేందుకు పోలీసుల చర్యలు తీసుకుంటున్నారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మృతురాలి కుటుంబ సభ్యులను ఐసిడిఎస్ అధికారులతో కలిసి ఒన్ టౌన్ సి.ఐ రెడ్డెప్ప.. విచారించారు. మృతురాలి ముగ్గురు పిల్లలను ఐసిడిఎస్‌కు అప్పగించారు.

దొంగతనాలపై కేసు నమోదు

- పామిడి సి.ఐ రాజశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో, అనంతపురం: పామిడి పట్టణంలోని మెయిన్ రోడ్డులో జరిగిన చిన్నచిన్న దొంగతనాలపై కేసు నమోదు చేశామని సి.ఐ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. దొంగతనాలు జరిగిన వివరాలు... నాగమల్లారెడ్డి మెడికల్ షాపులో రూ.150...రవికుమార్ టీ షాప్, శ్రీనివాస జనరల్ లో రూ.400 విలువచేసే సిగరెట్లు... సెల్‌ఫోన్ల సిమ్ కార్డుల దుకాణంలో రూ. 500. కృష్ణ జనరల్ స్టోర్స్‌లో రూ.1000... అగ్రికల్చర్ ఎలెక్ట్రికల్ స్టార్టర్ దుకాణంలో నగదు, వస్తువులు కలిపి రూ. 2,850 చోరీ చేశారు. ఈ బాధితులతో ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని సి.ఐ తెలిపారు.

రాజకీయ పార్టీలతో జాయింట్ కలెక్టర్ సమావేశం

విశాలాంధ్ర, ఉరవకొండ : ఉరవకొండ తహసిల్దార్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు అన్ని అనుమతులు, ఖర్చులు, మరియు క్లెయిమ్‌ల పరిష్కారం గురించి తెలియజేయడం జరిగింది. ఎంసిసి అమలు పకడ్బందీగా జరగాలన్నారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి, టిడిపి, బీఎస్పీ, సిపిఐ తదితర గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఈఆర్ఓ శిరీష, తహసీల్దార్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

కంట్రోల్ రూమ్ నుంచి ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలి

విశాలాంధ్ర: ఉరవకొండ : కంట్రోల్ రూమ్ నుంచి ఎప్పటికప్పుడు నివేదికలను సకాలంలో అందించాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉరవకొండ నియోజకవర్గానికి సంబంధించి ఉరవకొండలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ని జెసి తనిఖీ చేశారు. మాట్లాడుతూ ఎంఎం యు, సి అర్ యు, ఎఫ్ ఎంయు, ఈఎంయు, ఎస్‌డబ్ల్యుపియు మొదలైన ఇన్‌ఛార్జ్‌లను వారి బృందాలతో షిఫ్టుల వారీగా పనిచేయాలన్నారు. ఎన్నికల నివేదికలను త్వరితగతిన అందించాలని ఆదేశించారు.

ప్రజాగళం సభను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-రాప్తాడు (రామగిరి) : రాప్తాడు మండల నియోజకవర్గ కేంద్రంలో నేడు జరగ నున్న టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజాగళం మహాసభను విజయవంతం చేద్దామని బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు బడముద్దల రంగయ్య, మాజీ జెడ్పిటిసి రామ్మూర్తి నాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం రామగిరి టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో సీఎం జగన్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారన్నారు. ఇక రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుం దన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత నాయకత్వంలో ప్రజాగళం సభకు పెద్దఎత్తున తరలివెళ్దామన్నారు. కార్యక్రమంలోమాజీ ఎంపీపీ పరందామ యాదవ్, మండల కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, తెలుగుయువత అధ్యక్షుడు లింగ శ్రీధర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ శివ కుమార్, మాదాపురం శంకర్ పాల్గొన్నారు.

గుంటుపల్లి నాగేశ్వరరావు సేవలు మరువలేనవి...

నాయూ బ్రాహ్మణ సంఘం సభ్యులు



విశాలాంధ్ర-శింగనమల : నాయీ బ్రాహ్మణ అభ్యున్నతకై నిరం తరం పాటుపడిన నాయకుడు టీడీపీ జాతీయ క్రమశిక్షణ సంఘం ఉపాధ్యక్షులు, నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ మాజీ చైర్మన్ గుంటుపల్లి నాగేశ్వరరావు అని బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి ఎం ఆదినారాయణ పేర్కొన్నారు. ఆయన అకాల మరణానికి చింతిస్తూ తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కార్యక్ర మంలో టీడీపీ బీసీ ఫెడరే షన్ అధ్యక్షుడు కొల్లు రవీంద్ర, మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ళ నారాయణరావు, ఎమ్మెల్సీ దువ్వరపు రామారావు, గురుమూర్తి, తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం, నాయీ బ్రాహ్మణ నాయకులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 27, మార్చి 2024

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

- గ్యాంబ్లింగ్, క్రికెట్ బెట్టింగ్ పూర్తిగా అరికట్టాలి..
- బోర్డర్ చెక్‌పోస్టుల్లో తనిఖీలు ముమ్మరం చేయండి
- ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై నిఘా ఉంచాలి
- ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి

విశాలాంధ్ర, పుట్టపర్తి:- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాల యంలోని కాన్ఫరెన్స్ హాల్లో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సమయం దగ్గర పడే కొద్ది పోలీస్ వ్యవస్థ చాలా అప్రమత్తంగా ఉండాలని,క్రికెట్ బెట్టింగ్‌లపై పోలీసులు నిఘా ఉంచాలన్నారు. డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు నేర నివారణకు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు.ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు లోబడి పని చేయాలని ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి ఎస్వీ మాధవ్ రెడ్డి పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచించారు. పోలీసులు బాధ్యతగా పని చేయాలని, ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు వాస్తవాలను మీడియా కు వెల్లడించాలన్నారు. ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై నిఘా ఉంచాలని, నాకా బందీలు ముమ్మరం చేయాలి, ఎన్నికల సమయంలో పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.ఫ్యాక్షన్ ప్రభావిత ప్రాంతాలలో అవసరమైతే పికెట్ లు ఉంచి,ముందస్తు జాగ్రత్తల చర్యలు చేపట్టాలన్నారు.స్ట్రాంగ్ రూమ్ ల దగ్గర సిసి కెమెరాలతో పకడ్బందీ నిఘా ఉంచాలన్నారు.పోలింగ్ రోజు సెంట్రల్ పోలీసు బలగాలతో, రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్ పోలీసులతో పెట్రోలింగ్, రాత్రి గస్తీ విధులు పకడ్బందీగా ఉండాలన్నారు.

ఎప్పటికప్పుడు చెక్ పోస్టులలో పోలీసు అధికారులు తనిఖీలు చేపట్టి,పటిష్ట నిఘా ఉంచాలన్నారు. అక్రమ మద్యం పూర్తిగా అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, వాహనాలు తనిఖీలు చేపట్టాలని, సాయంత్రం వేళల్లో రోడ్లపై విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలి. చెక్ పోస్టులలో ఏదైనా పట్టుబడితే సంబంధిత ఇన్ కం ట్యాక్స్ అధికారులకు లేదా ఇతర అధికారులకు సమాచారం అందించాలన్నారు. పేకాట , గ్యాంబ్లింగ్‌పై నిఘా ఉంచాలి. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎన్ విష్ణు,డిఎస్పీలు, కన్జక్షన్, వాసుదేవన్, శ్రీలత, బాబ్జి జాన్ సైదు, దిశా డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, సైబర్ క్రైమ్ సీఐ హేమంత్ కుమార్, ఎలక్షన్ సెల్ సీఐ విక్రమ్, ఎస్బి ఎస్ఐ ప్రదీప్‌కుమార్, సిఐలు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ

విశాలాంధ్ర, పుట్టపర్తి: పుట్టపర్తి మున్సిపాలిటీ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. మంగళవారం సాయి ఆరామంలో శ్రీసత్యసాయి జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న నాయి బ్రాహ్మణులంతా కలిసి సుగమంచి శ్రీనివాసులు అధ్యక్షతన పట్టణ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవా ధ్యక్షులు రిటైర్డ్ టీచర్ బి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో పుట్టపర్తి పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. పట్టణాధ్యక్షుడిగా సుగమంచి శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఉపాధ్యక్షుడిగా సుగమంచి సుబ్రహ్మణ్యం, కాను గల కిష్టప్ప, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, కోశాధి కారి మల్లేపల్లి జయ చంద్ర, జాయింట్ సెక్రె టరీగా సుగమంచి వెంకట రమణలను ఎన్నుకున్నారు. నాయి బ్రాహ్మణులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీ యంగా,అభివృద్ధి చెందాలంటే విభేదాలను వీడాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో కూడా పార్టీలకతీతంగా ఈ సంఘం పనిచేస్తుందన్నారు.

సూర్యప్రభ, చంద్రప్రభ వాహనాలపై నారసింహుడు

మార్మోగిన గోవింద నామస్మరణ

ఆలయంలో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు

విశాలాంధ్ర, కదిరి: నవ నారసింహ క్షేత్రాల్లో ఒక్కటైనా శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నారసింహుడు సూర్య చంద్ర ప్రభ వాహ నాలపై ఊరేగుతూ భక్తులకు దర్శన మిచ్చారు. ఇందులో భాగంగా మంగళవారం యాగశాలలో పూజా కైంకర్యాలు చేసిన అనంతరం ఖాద్రీశుని ప్రత్యేకంగా అలంకరణ చేసిన పల్లకిలో ఉంచి ఆలయ ప్రధాన అర్చకులు ఏవి.నర సింహచార్యులు, పార్ధసారధి చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించిన పగలు సూర్య ప్రభ వాహనంపై, రాత్రి చంద్ర ప్రభ వాహనంపై విహరిస్తూ తిరుమాడ వీధులలో విహరించిగా భక్తులు భక్తిశ్రద్ధలతో భజనలు చేస్తూ కాయ కర్పూరం అందచేసి మొక్కులు తీర్చుకొన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల కాల క్షేమం కోసం పగలు రాత్రి ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో ఆకట్టు కుంటున్నాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా డిఎస్పీ శ్రీలత ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఉప కమిషనర్ వెండిదండి శ్రీనివాసరెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సుపరిపాలనతో ఆదరణ పొందాం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి...

విశాలాంధ్ర ధర్మవరం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో సుపరిపాలన అందించి రాష్ట్ర ప్రజల ఆదరణ పొందడం జరిగిందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. మంగళ శారం కార్యాలయంలో పట్టణంలోని 16వ 20వ వార్డులకు సంబంధించిన దాదాపు 325 కుటుంబంలోని వారందరూ వైసీపీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారందరికీ పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమం 16వ వార్డు కౌన్సిలర్ కేత లోకేష్, 20వ వార్డు మేడాపురం సూరి ఆధ్వర్యంలో జరిగాయి. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా కులాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా, అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తూ, ముఖ్యమంత్రి మంచి పాలన అందిచారన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్నీ 90 శాతం అమలుపరిచిన ఘనత ముఖ్య మంత్రికే దక్కిందదన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా, అదేవిధంగా నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనకు తాను చేసిన అభివృద్ధి పనులను దృష్టిలో పెట్టుకొని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బాల్రెడ్డి, నీలూరి ప్రకాష్, గోరకాటి పురుషోత్తంరెడ్డి, తోపుదుర్తి వెంకటరాముడు, జిలాన్ భాష, శంకర్ యుగంధర్, బేరే కేశవ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర తొగట వీర క్షత్రియ సంఘం ఉపాధ్యక్షుడు బీజేపీలో చేరిక

విశాలాంధ్ర ధర్మవరం: ఉమ్మడి అనంతపురం జిల్లా ధర్మవరం ప్రాంతానికి చెందిన చేనేత నాయకుడు, రాష్ట్ర తొగట వీర క్షత్రియ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనాల మారుతీ గోవింద ప్రసాద్ విజయవాడలో జరిగిన బీజేపీ పదాధికారుల సభలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి సమక్షంలో బీజేపీలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో బీజేపీ అమలుచేసిన సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై చేనేత పరిశ్రమ అభివృద్ధికై తాను బీజేపీలో చేరినట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ, జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థుల గెలుపునకై తన సాయి శక్తుల కృషి చేస్తానని తెలిపారు.

మద్యం బాటిల్లు స్వాధీనం...

విశాలాంధ్ర ధర్మవరం: పుట్టపర్తి అడిషనల్ ఎస్పీ నాగభూషణ, ఎన్‌ఫోర్సుమెంట్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు పట్టణంలోని శాంతినగర్‌లో సెబ్ అధికారులు దాడులు చేసిన బత్తల శ్రీనివాసులు అనే వ్యక్తి ఇంట్లో 12 ఆర్మీ మద్యం బాటిల్ కలిగి ఉండడంతో, మద్యం పార్టీలను స్వాధీనం చేసుకొని, నిందితున్ని అరెస్టు చేసినట్లు సీఐ గురు ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై రాజన్న కానిస్టేబుళ్లు గిరీష్ కుమార్, మల్లికార్జున, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోను ఢీకొన్న లారీ.. డ్రైవర్ మృతి

విశాలాంధ్ర ధర్మవరం: పట్టణంలోని మార్కెట్ యార్డ్ సిపిఎం ఆపోజిట్ వద్ద మంగళవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఆగి ఉన్న ఆటోను తాడిపత్రి నుంచి వస్తున్న లారీ ఢీకొనడంతో బసనేపల్లి గ్రామానికి చెందిన ధనుంజయ రెడ్డి(42) అక్కడికక్కడే మృతి చెందారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ఓ నిండు ప్రాణం బలైంది. మంగళవారం తెల్లవారుజామున ఆటోలో కార గాయలు తీసుకొని ధర్మారానికి వస్తూ మార్కెట్ యార్డ్ వద్ద రోడ్డుకు పూర్తిగా పక్కన నిలబెట్టుకొని ఉండగా, తాడిపత్రి నుంచి ధర్మవరం వైపు వస్తున్న లారీ ఒక్కసారిగా ఆటో వైపు దూసుకుపోవడంతో, ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, లారీని స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. తదుపరి టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతునికి భార్య సునీత, కొడుకు, కూతురు ఉన్నారు. కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు, బంధువులు కోరుతున్నారు.

పావగడ పీఎల్‌డీ బ్యాంక్ ఛైర్మన్‌గా పెద్దారెడ్డి

సన్మానించిన మడకశిర వైసీపీ నాయకులు ...

విశాలాంధ్ర, మడకశిర : పావగడ తాలూకా పిఎల్‌డి బ్యాంక్ ఛైర్మన్‌గా మంగళవారం విశాలాంధ్ర విలేఖరి తిమ్మారెడ్డి చిన్నాన్న మీనకుంటపల్లి పెద్దారెడ్డి ఎన్నికయ్యారు.మడకశిర వైఎస్ఆర్ సీపీ నాయకులు నాయకులు ఆయనను ఘనంగా సత్కరించారు. పంచాయతీ వార్డు మెంబర్‌గా మొదలైన పెద్దారెడ్డి రాజకీయ ప్రయాణం కామనదుర్గ పంచాయతీ ప్రెసిడెంట్, వరుసుగా మూడుసార్లు సింగిల్ విండో అధ్యక్షుడిగా 10 సంవత్సరాలు పాల ఉత్పత్తిదారుల సొసైటీ అధ్యక్షునిగా గతంలో కొనసాగారు. ఆయన సేవలను గుర్తించి పావగడ తాలూకాకు ఉన్నతమైన పిఎల్‌డి బ్యాంక్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఎంతో హుందాగా జీవించే పెద్దారెడ్డి ఇప్పటికీ తన ఇంట్లోని గేదెల పోష ణను తనే స్వయంగా చూసు కుంటాడు అంటే అతని జీవనశైలి ఎలా ఉంటుందో అర్థం చేసు కోవచ్చు. పదవులు ఎప్పటికీ శాశ్వతం కాదని మనం ప్రజలకు చేసిన సేవలే శాశ్వతం అనే సిద్ధాంతాన్ని నమ్మే అతి కొద్దిమంది రాజకీయ నాయకులలో పెద్దారెడ్డి ముందు వరుసలో ఉంటారు. ఇప్పటివరకు ఓటమి అతని దరి చేరలేదు. అంకితభావంతో పనిచేస్తూ రైతుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు రామిరెడ్డి,ఎంపీపీ కవిత సత్యనారాయణ రెడ్డి, జడ్పిటిసి సరోజమ్మ మూర్తి,స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు గౌడ్, మున్సిపల్ ఛైర్ పర్సన్ తనయుడు జయరాజ్, కౌన్సిలర్ నాగేంద్ర, సర్పంచులు పాల్గొన్నారు.

టీడీపీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం

విశాలాంధ్ర, పెనుకొండ : తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు, హిందూపురం పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి బికే పార్థ సారథి అధ్వర్యంలో పెనుకొండ నియోజకవర్గ సమీక్షా సమావేశం మంగళ వారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టిడిపి నియోజకవర్గ ఇంచార్జి నరసింహారావు హాజరై మాట్లాడుతూ వచ్చే ఎన్నిక ల్లో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడిని ముఖ్య మంత్రిని చేయాలన్న దృఢ సంకల్పంతో నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగల ఏకైక నాయకుడు చంద్రబాబు అని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పెనుకొండ నియోజక వర్గం, హిందూపురం పార్లమెంటు అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం పెనుకొండ నియోజకవర్గంలోని పెనుకొండ, పరిగి, గోరంట్ల, రొద్దం, సోమందేపల్లి, మండలాల వారీగా ఎన్నికల ప్రచార కార్యాచరణ చర్చించారు. కార్యక్రమంలో టిడిపి హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి పార్థసారథి పెనుకొండ నియోజకవర్గ అభ్యర్థి సవితమ్మ మండల కన్వీనర్లు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థి విస్తృత ప్రచారం...

విశాలాంధ్ర, పెనుకొండ : పెనుకొండ నగర పంచాయతీలోని 13వ వార్డులో మంగళ వారం పెనుకొండ వైసీపీ అభ్యర్థి ఉషశ్రీ చరన్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కౌన్సిలర్ చంద్రకళ కిష్టప్ప ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్తూ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. జగన్మోహన్ రెడ్డి ఇంత వరకు చేసిన అభివృద్ధి పనులు సంక్షేమ కార్యక్రమాలు, రాబోయే ఐదు సంవత్సరాలకు మీ చల్లని దీవెనలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మీద ఉండాలని కోరారు. సంక్షేమ సారథిని దీవించాలని కోరారు ఆమెతో పాటుగా వైస్ ఛైర్మన్ సునీల్, కన్వీనర్ నరసింహ, గణేష్, సుధాకర్ రెడ్డి, ఫరీద్, కొండల రాయుడు, ఆంజనే యులు, నాయుడు, శంకర్ రెడ్డి, సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

ఏప్రిల్ 17వ తేదీన జిల్లా స్థాయి ఎద్దుల బండ్ల పోటీలు ....

విశాలాంధ్ర, గోరంట్ల : హైదరాబాద్‌లో స్థిరపడిన ఎంతోమందికి సహాయ సహకారాలు అందిస్తూ పుట్టిన ఊరును మరవకుండా సొంత ఊరికి ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలన్న సేవా దృక్పథంతో శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలంలోని కరావులపల్లి తండాకు చెందిన సునీత శంకర్ లాల్ నాయక్ ప్రతి ఏడాది శ్రీరామనవమి పండుగకు జిల్లా స్థాయి ఎద్దుల బండ్ల పోటీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఏప్రిల్ 17వ తేదీన కరావులపల్లి తండా వద్ద వెలసిన సీతారాముల దేవాలయం, ఈశ్వరుని విగ్రహం ,అభయాంజనేయ స్వామి విగ్రహాల వద్ద జిల్లా స్థాయి ఎద్దుల బండ్ల పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. విజేతలకు మొదటి, రెండు, మూడు, నాలుగు, ఐదవ బహుమతులు వరుసగా రూ.60 వేలు, రూ.50 వేలు. రూ.40 వేలు, రూ.30 వేలు , రూ.20 వేలు అందిస్తామన్నారు. అలాగే రూ.500లు ఎంట్రీ ఫీజు చెల్లించి ఎద్దుల పందెం పోటీల్లో పాల్గొనేందుకు వారు 9912187783, 9000895664 నెంబర్లను సంప్రదించి రైతుల పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు, అయితే సునీత శంకర్లాల్ నాయక్ గత 27 సంవత్సరాలుగా దేవాలయాలను నిర్మించి గతంలో ఉచిత వివాహాలతో పాటు ఎద్దుల బండ్ల పోటీలు వాలీబాల్ పోటీలు కబడ్డీ పోటీలు రాతిదూలం లాగుడు పోటీలు ఇలాంటి ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గంపల రమణారెడ్డి, జెడ్పీటీసీ పాలే జయరాం నాయక్, చింతా రామచంద్రారెడ్డి, సర్పంచ్ ప్రమీల ముసలిరెడ్డి, సామాజిక సేవకులు పుట్టగుండ్లపల్లి వెంకట శివారెడ్డి పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షలకు 95 శాతం హాజరు :

విశాలాంధ్ర, కొత్తచెరువు : శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా మంగళ వారం జరిగిన బయాలజీ సైన్స్ పరీక్షలో 95 శాతం విద్యార్థులు హాజరయ్యారని డీఈవో మీనాక్షి తెలిపారు జిల్లావ్యాప్తంగా 115 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించగా 25,733 మందికి గాను 24,430 మంది విద్యార్థులు హాజరయ్యారు. 1303 మంది జిల్లావ్యాప్తంగా గైరహాజరయ్యా రన్నారు. పరీక్ష కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్కడ 144 సెక్షన్ అమలు చేయడం జరిగిందన్నారు. అన్ని కేంద్రాల్లో ప్రశాంతంగా ఈ పరీక్షలు నిర్వహించినట్లు ఆమె చెప్పారు.

నేడు అగళి మండలంలో ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-అగళి : మండలంలో బుధవారం మడకశిర టీడీపీ, జన సేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాజీ జడ్పీటీసీ రామక్రిష్ణ యాదవ్ బొమ్మర్శనపల్లి మంజునాథ్ తెలిపారు. మండలంలోని ఎచ్‌డి హళ్లి బైలా ఆంజినేయ స్వామి దేవాలయంలో ఉదయం 9 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం 10 గంటలకు హుళ్లేకెరా 11 గంటలకు ఓడగుంటనహళ్లి గ్రామంలో ప్రచారం మధ్యాహ్నం 12 గంటలకు వడ్రహట్టి 12:30 గంటలకు గాయత్రి కాలనీ ఓంటి గంటకు సుగాలి తాండ 2 గంటలకు ఎచ్‌డి హళ్లిలో భోజన విరామం 3 గంటలకు పి.బ్యాడిగేరా 4 గంటలకు యూ.తోణసనపల్లి సాయంత్రం 5 గంటలకు తోణసనపల్లి సాయంత్రం 5 గంటలకు కేంకేరాలో ప్రచారం ముగిస్తుందన్నారు.

ప్రజాగళం రోడ్‌షో జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర, కదిరి : టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రజా గళం రోడ్ షో ను జయప్రదం చెయ్యాలని టీడీపీ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కోరారు. మంగళవారం ఆయన నివాసంలో జనసేన, బి జేపీ నియోజకవర్గం నాయకులు భైరవ ప్రసాద్ వేణుగోపాల్ రెడ్డి లతో కలిసి ఆయన మాట్లాడుతూ 28న సాయంత్రం ఐదు గంటలకు డిగ్రీ కళాశాల నుండి కాలేజ్ సర్కిల్ పూలే విగ్రహం వరకు రోడ్ షో ఉంటుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్డీఏ కూటమి తో పని చెయ్యడం జరుగుతుందన్నారు.గత ఐదేళ్ల లో వైసీపీ పాలనలో సీఎం జగన్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారన్నారు.టీడీపీ అధినేత చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు

వైద్యుల కృషి మరువలేనివి..

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణారెడ్డి

విశాలాంధ్ర ధర్మవరం: ప్రజలందరికీ వైద్యం అందించుటలో వైద్యుల కృషి ఎంతో ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రేగాటిపల్లి గ్రామంలో జరుగుతున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య సేవలు అందుతున్నాయా? లేదా? అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి అధికారులతో సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం తప్పనిసరిగా సేవా బాధ్యతతో విధులను నిర్వర్తించాలని తెలిపారు. ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ పుష్పలత, నాగరాజు, చిన్న పిల్లల వైద్య నిపుణులు వెంకటేశ్వర్లు, ఈఎన్‌టీ స్పెషలిస్ట్ డాక్టర్ నివేదిత. ఆప్తాలని ఆఫీసర్ ఉరుకుందప్ప, కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో చీరల పంపిణీ



విశాలాంధ్ర ధర్మవరం: పట్టణంలోని దుర్గానగర్‌లో గల వృద్ధాశ్రమంలోని మహిళలందరికీ ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షుడు నాగరత్న ఆధ్వర్యంలో హోళీ దినోత్సవం సందర్భంగా చీరలు పంపిణీ చేశారు. అనంతరం అధ్యక్షురాలు నాగరత్న మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో సేవలను మరింత విస్తరింప చేస్తామని, మా అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. తదుపరి అక్కడ ఉన్న వృద్ధుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాజేశ్వరి, కళ, గాయత్రి, పర్వీన్, లక్ష్మి, చంద్రిక, పుష్పలత, ఆదిలక్ష్మి పాల్గొన్నారు

టీడీపీ అధినేత చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం...

విశాలాంధ్ర, శెట్టూరు : టీడీపీ అధినేత చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని కళ్యాణ్‌దుర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమ్మినేని సురేంద్రబాబు అన్నారు. మండల పరిధిలో ఐదు కళ్ళు యాటకల్లు, అడవి గొల్లపల్లి,శెట్టూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం భాగంగా బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఐదేళ్ళ వైసీపీ పాలనలో అన్ని వర్గాలు ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యాయన్నారు. సంక్షేమ పథకాల సాకు చూపి పన్నుల రూపంలో దోచుకున్నారన్నారు అధికారం వచ్చిన వెంటనే గ్రామాలను అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన తెలియజేశాడు సైకిల్ గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని ప్రజలను అభ్యసించాడు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ టియర్ తిప్పేస్వామి, మాజీ జెడ్పీటీసీ కవిత గురుప్రసాద్, గ్రామ సర్పంచ్ కుమార్, నగేష్ యాదవ్, మాజీ సర్పంచ్ రామాంజనేయులు మారుతి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ మోడల్ కాలేజీలో ఇంటర్ ప్రవేశాలు

ప్రిన్సిపాల్ ఆర్.పద్మశ్రీ ...

విశాలాంధ్ర ధర్మవరం: పట్టణంలోని గుట్ట కింద పల్లిలో గల ఏపీ మోడల్ కళా శాలలో ఇంటర్ మొదటి సంవత్సరం(2024-25 సంవత్సరపు) ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలని కళా శాల ప్రిన్సిపాల్ ఆర్. పద్మశ్రీ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇంటర్‌కు దరఖాస్తు చేసుకునేవారు ఆన్‌లైన్‌లో దర ఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.150లు ఫీజు, ఓసీ, బీసీ విద్యార్థులకు రూ.200ల ఫీజు చెల్లించాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో ఈనెల 28 నుండి మే 22వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఉచిత విద్యతోపాటు కళాశాలలో బోధన మాధ్యమం ఆంగ్లంలో ఉంటుందన్నారు. విద్యను అభ్యసించు టకు ఎటువంటి ఫీజులు వసూలు చేయబడవని తెలిపారు. విద్యార్థులు జిల్లాలో ప్రభుత్వం లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలలో పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఇంటర్ ప్రవే శాలు 10వ తరగతి మార్కుల మెరిట్ ద్వారా రిజర్వేషన్ రూల్స్ ప్రకారం ఇవ్వబడుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 7981171568కు గానీ 6305974274కు సంప్రదించవచ్చునని తెలిపారు.

గోనుగుంట్లకు సీటు కేటాయించాలి

విశాలాంధ్ర ధర్మవరం:: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ధర్మవరం నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తులో భాగంగా ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే సీటును బీజేపీకి కేటాయించడం హర్షనీయమని, ఇందులో భాగంగా స్థానికుడు మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణకే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని వేలాదిమంది నియోజకవర్గంలోని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు కలిసి ధర్మ వరంలో దాదాపు 7వేల మందితో ర్యాలీని నిర్వహించారు. బీజేపీ జెండాలు రేపరెపలా డుతూ నినాదాలు మార్మోగాయి. గతంలో ఎమ్మెల్యేగా పనిచేస్తూ, నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిన మహనీయుడు గోను గుంట్ల సూర్యనారా యణనే తెలిపారు. ధర్మవరం ప్రాంతం అభివృద్ధి సాధకుడు, ప్రజా నాయకుడు గోనుగుంట్ల సూర్యనారాయణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు.

మరోమారు జగనన్నను ఆదరించండి

విశాలాంధ్ర, కదిరి : రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కొత్త చరిత్ర సృష్టించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని గెలిపించడంతో పాటు సీఎం జగనన్నను మరోమారు ముఖ్య మంత్రిని చేసుకుందామని బి.ఎస్ దిల్షాద్ పర్వీన్ మక్బూల్ పేర్కొన్నారు. మంగళవారం కదిరి మున్సిపల్ పరిధిలోని 6, 24వ వార్డుల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వార్డులోని ప్రతి గడపను సందర్శించిన ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి అక్క చెల్లెమ్మలను సొంత కుటుంబ సభ్యులులాగా భావించి వారి అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం జగనన్నను మరోసారి అదిరించాలని విజ్ఞప్తి చేశారు. మహిళలు ఆర్థికంగా బలపడటానికి జగనన్న చేదోడు, వైఎస్ఆర్ ఆసరా వంటి పథ కాల ద్వారా ప్రతి పేద మహిళకు లబ్ధి చేకూ ర్చిన ఘనత సీఎం జగనన్న కు దక్కుతుందన్నారు. అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాలు అమలు చేస్తూ నేరుగా తల్లుల ఖాతాలో డబ్బులు జమ చేశారని గుర్తు చేశారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 27, మార్చి 2024

అర్ధరాత్రి పచ్చని చెట్లపై గొడ్డలి వేటు

- పోలీస్ స్టేషన్ పక్కనే 8 చింత చెట్ల నరికివేత.. - రియల్ ఎస్టేట్ పై కేసు నమోదు..

విశాలాంధ్ర, లేపాక్షి : చుట్టూ మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు ఇటువైపు జాతీయ రహదారి అంతకుమించి రక్షణ వలయం కలిగిన పోలీస్ స్టేషన్ అడుగు దూరంలో అర్ధరాత్రి నిబంధనలకు విరుద్ధంగా 8 పచ్చని అతిపెద్ద చింత చెట్లపై రియల్ ఎస్టేట్ వ్యాపారాలు గొడ్డలి వేటు వేశారు. లేపాక్షి లోని పోలీస్ స్టేషన్ పక్కన భూమిలో గత 40 ఏళ్ల క్రితం నాటిన చింత చెట్లు సోమవారం అర్ధరాత్రి చెట్లను నరికి వేయడంతో ఉదయాన్నే రోడ్డుపై వెళ్లే ఒక్కసారిగా అవాక్కయ్యారు. అయితే పోలీస్ స్టేషన్ పక్కనే గుట్టుచప్పుడు కాకుండా అంత పెద్ద చెట్లు నరకడం పట్ల లేపాక్షిలో చర్చిని అంశంగా మారింది మంగళవారం ఉదయం విషయం తెలుసుకున్న ఎస్ఐ గోపి చెట్లు నరికేసిన విధానాన్ని పరిశీలించి రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లా రు. తాసిల్దార్ రెవెన్యూ సిబ్బంది ఆ స్థలాన్ని పరిశీలించి చెట్లకు సంబంధించిన యాజమాన్య వివరాలను సంబంధిత అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఫారెస్ట్ అధికారులు అక్బర్ లేపాక్షి చెందిన శ్యాం ప్రసాద్ రెడ్డిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఇలా చెట్లపై ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా చెట్లను నరికి వేస్తే కఠిన చర్యలు తప్పవని అటవీశాఖ అధికారులు హెచ్చరించారు. అయితే ఇలా చెట్లు నరికివేత పై అడవి శాఖ అధికారులు తూతూ మంత్రంగా జరిమానా వేసి వదిలేస్తారు అనే సమాచారంతో ఓ పర్యావరణ పర్యవేక్షణ వ్యక్త రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్టు సమాచారం..

పార్టీ ప్రతినిధులతో ఆర్వో సమావేశం..

విశాలాంధ్ర-శింగనమల : మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం సాధారణ ఎన్నికలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆర్వో వెన్నెల శ్రీను సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆఫ్ ఇండియా వారు ఈనెల 16వ తేదీన సార్వత్రిక ఎన్నికలు 2024 నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఏప్రిల్ 18వ తేదీన గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని, నామినేషన్లకు తుది గడువు ఏప్రిల్ 25వ తేదీ వరకు ఉంటుందని, నామినేషన్ల స్క్రుటిని ఏప్రిల్ 26వ తేదీ, అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు ఏప్రిల్ 29వ తేదీ వరకు గడువు ఉంటుందని, మే 13వ తేదీన పోలింగ్ జరుగుతుందన్నారు, జూన్ 4వ తేదీన కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగు తుందని, జూన్ 6వ తేదీన ఎన్నికల ప్రక్రియ ముగియ నుందని వివరించారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నాలుగో విడతలో ఆంధ్రప్రదేశ్‌లో పోలింగ్ జరుగుతుందని, ఎన్నికలు ప్రశాంతంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని విధాల సన్నద్ధం అవుతున్నామని తెలిపారు. నామినేషన్ స్వీకరణకు పది రోజుల ముందు వరకు ఫామ్-6 దరఖాస్తులను తీసుకుంటామని, కొత్తగా ఓటు హక్కు నమోదు అవుతున్న వారు, ఎక్కడా ఓటు లేని వారి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఫామ్ -7 కు సంబంధించి ఏవైనా తొలగింపులు చేయాలంటే సీఈవో కార్యాలయానికి పంపించి అనుమతి తీసుకున్న తర్వాత తొలగింపులు చేయడం జరుగుతోందని తెలిపారు. ఫామ్-6 దరఖాస్తుల పరిశీలన అనంతరం ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. స్వీప్ యాక్టివిటీలో భాగంగా ఓటింగ్ శాతం పెంచడంపై నెలరోజులపాటు యాక్షన్ ప్లాన్ ఇవ్వడం జరిగిందని, ఓటు హక్కు వినియోగించుకోవడం, ఓటు నమోదైన వారు నిష్పక్షపాతంగా ఓటు వేయడంపై అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా ఓటు హక్కు వినియోగించుకోవడంపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల కమీషన్ సూచనల మేరకు తాగునీరు, మెడికల్ సౌకర్యం, ర్యాంప్, లైట్స్, ఫ్యాన్స్, తదితర అన్ని రకాల సదుపాయాలను కల్పించడం జరుగుతోందన్నారు. గత ఎన్నికల్లో 90 శాతం కన్నా ఎక్కువగా ఓటింగ్ జరిగిన, మైనస్ 10 శాతం కన్నా తక్కువగా పోలింగ్ జరిగిన, లా అండ్ ఆర్డర్ సమస్యలు లాంటి క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను గుర్తించడం జరిగిందని వివరించారు. ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాలు, రిసెప్షన్ సెంటర్ లను అనంతపురం నగరంలోని జేఎన్టీయూలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు, ఏప్రిల్ 12వ తేదీన ఈవీఎం మొదటి రాండమై జేషన్, మే ఒకటో తేదీన ఈవీఎం రెండవ రాండమై జేషన్ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి పోలింగ్ పర్సనల్‌కు శిక్షణ కార్యక్రమాలు ఏప్రిల్ నాలుగో తేదీ నుంచి 10వ తేదీలోపు పూర్తి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, డీలర్లు, వాలంటీర్లు,రాజకీయ పార్టీలకు సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొనకుండా చర్యలు తీసుకున్నామన్నారు, నియోజకవర్గంలోని ఆరు మండలాల తహసిల్దార్లు ఎంపీడీవోలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వాలంటీర్లపై ఆరోపణలు మానుకోండి

- ప్రజలకు మంచి చేస్తున్నారు వాలంటీర్లు
- మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప ..

విశాలాంధ్ర-అగళి : జనసేన పార్టీ నాయకులు వాలంటీర్లపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, ఈ ఆరోపణలను మానుకోవాలని మడకశిర నియోజకవర్గ సమన్వయ కర్త ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప తెలిపారు. స్థానికంగా నూతనంగా ఏర్పాటు చేసిన వైసీపీ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈరలక్కప్ప మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పథకాలను నేరుగా వాలంటీర్‌లు ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేస్తున్నారని వారి సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు మంచి సేవలు అందిస్తున్న వాలంటీర్లు చూసి ఓర్వలేక జగన్మోహన్‌రెడ్డిపైన వాలంటీర్లపైన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసం చేస్తున్న సేవలు చిరస్థాయిగా నిలిచిపోతా యన్నారు. రాబోవు ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం తథ్యమని ఆశాభవాన్ని వ్యక్తపరిచారు. వైసిపి పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం కర్ణాటక ప్రాంతం లోని నాయకనహట్టి గ్రామంలో తిప్పేస్వామి బ్రహ్మారథోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఇరిగేపల్లి గ్రామంలో నిర్వహించిన ఎండు కొబ్బరి హెూమం కార్యక్రమంలో ఈరలక్కప్ప పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ జెసిఎస్ కన్వీనర్ మహేంద్ర కోఆప్షన్ సభ్యుడు నాసిర్ సాబ్, ఎంపీటీసీ సభ్యులు మంజుల సతీష్, జయమ్మ సురేష్, గాయత్రి హేమంత్ రాజ్, లింగమ్మ బసవరాజ్, సర్పంచులు మంజుల నటరాజ పాల్గొన్నారు

టీఎన్.దీపిక వేణుకు తీర్థ ప్రసాదాలు అందజేత...

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంనందు మంగళవారం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి టీ యస్. దీపిక వేణును, సుబ్రహ్మణ్యంస్వామి కమిటీ సభ్యులు వెల్ గురుస్వామి, తమిళ్ సతీష్, కలై, టీ. సి.మణి మర్యాదపూర్వకంగా కలిసి తీర్థ ప్రసాదాలు అందించారు.

సాంబశివా రెడ్డి కుటుంబం పెత్తనాన్ని తగ్గించాలి..

- శివపురం పెద్దమ్మ దేవాలయం వద్ద వైసీపీ అసమ్మతి నేతలు సమావేశం...

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల ఎస్సీ నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివరెడ్డి కుటుంబ పాలనను, అనుకూల అభ్యర్థి వీరాంజనేయులుకు మాత్రమే మేము వ్యతిరేకమని వైసీపీ పార్టీ కాదని శింగనమల మండలం శివపురం పెద్దమ్మ స్వామి ఆలయం దగ్గర అసమ్మతి నేతలు తరిమెల గోకుల్‌రెడ్డి, చామలూరు రాజగోపాల్, గార్లదిన్నె నారాయణరెడ్డి, నార్పల సత్యనారాయణ రెడ్డిలు అసమ్మతి కార్యకర్తలతో మంగళవారం భారీఎత్తున సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులుకు మద్దతుగా మేము మా కార్యకర్తలు పనిచేసే ప్రసక్తే లేదన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి శింగనమల అభ్యర్థిని మార్చాలని కోరారు. అభ్యర్థిని మార్చకపోతే భారీ ఓటమి ఖాయమని, అసమ్మతివర్గంలో ఉన్న దళిత నాయకులకు సీటు కావాలని మేము అడగడం లేదని ఆలూరు సాంబశివారెడ్డి తరపున కాకుండా పార్టీనే అభ్యర్థిని నియమించాలని కోరుకుంటున్నామన్నారు,

తోట రామ్మోహన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శింగనమల : మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జనసేన పార్టీ శింగనమల మండల అధ్యక్షుడు తోట ఓబులేసు ఆధ్వర్యంలో జనసేన పార్టీ యువ నాయకులు తోట రామ్మోహన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తోట రామ్మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రులో రోగుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియజేస్తూ రాబోయే కాలంలో భగవంతుడు ఆశీస్సులతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని అలాగే జనసేన పార్టీ ఎదుగుదల కోసం నా వంతు నేను సేవలు అందించడానికి ఎల్లప్పుడు కృషి చేస్తానని తెలిపారు.

వడదెబ్బపై అవగాహన...

ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసిన వైద్య సిబ్బంది

విశాలాంధ్ర, ఉరవకొండ : ఉరవకొండ మండలం చిన్న ముస్టూరు గ్రామంలో మంగళవారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది హెల్త్, వెల్ నెస్ కేంద్రంలో ఏర్పాటు చేసిన వడదెబ్బపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పావని, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండీ షఫీ మాట్లాడుతూ వేసవిలో ఉష్ణోగ్రతలు పెరగడం వలన బయట తిరగడం వలన వడదెబ్బ తగులుతుందని కనుక ప్రజలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు బయట ఎండలో తిరగ రాదని సూచించారు, ఆరుబయట ఎక్కువ సమయం పని చేయడం వలన వడదెబ్బ తగులుతుందని తెలిపారు. తీవ్రమైన తలనొప్పి తీవ్రమైన జ్వరం మగతగా ఉండడం అధికంగా దాహం వేయడం వంటి లక్షణాలు వుంటాయని తెపిపారు. ఇలాంటి వడదెబ్బ లక్షణాలు ఉన్నవారిని వెంటనే నీడపాటుకు చేర్చి దుస్తులు వదులు చేసి విసనకర్ర తో విసరాలని, తాగగలిగితే ఓఆర్ ఎస్ ద్రావణం తపుతూ వెంటనే వైద్యుల వద్దకు చేర్చాలని సూచించారు. ఎండాకాలంలో జనం బయటకు వెళ్ల వలసిన అవసరం ఉంటే కాలికి చెప్పులు ధరించి గొడుగు వాడాలని వెంట నీరు తీసుకెళ్లాలని, మద్యపానం, ధూమపానం మసాలా తిండి మానాలని సూచించారు. ఇంట్లో లభించే మజ్జిగ, కొబ్బరి నీరు లాంటివి అధికంగా తీసుకోవాలని ప్రతి ఇంట్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలిని సూచించారు. కార్యక్రమంలోహెల్త్ సూపర్వైజర్ శేఖర్ సిహెచ్ఓ హిమబిందు, ఏఎన్ఎం హేమలత, సిఓ.భగవాన్ దాస్ అంగన్వాడీ కార్యకర్తలు ఆశా కార్యకర్తలు 104 సిబ్బంది సురేష్, హెూన్నూర్ స్వామి పాల్గొన్నారు.

సరిహద్దు చెక్ పోస్టులో ముమ్మరంగా తనిఖీలు...

విశాలాంధ్ర-అగళి : ఎన్నికలు సమీపిస్తున్న వేళ కర్ణాటక సరిహద్దు చెక్‌పోస్ట్ పి.బ్యాడిగేరా గ్రామంలో మంగళవారం వాహనాల తనిఖీని ముమ్మరం చేశారు. కర్ణాటక ప్రాంతం నుంచి ఆంధ్రాలోకి ప్రవేశిస్తున్న వాహనాలు ఎస్ఐ వీరేష్ తనిఖీ చేశారు. ఎన్నికల వేళ కర్ణాటక నుంచి అక్రమ మధ్యాన్ని తరలించడాన్ని పూర్తిగా కట్టడి చేశామని ఎస్ఐ వీరేష్ తెలిపారు. అక్రమ మద్యంతోపాటు నగదు ఓటర్‌లను ప్రలోభాలు పెట్టే వస్తువులు తరలించకుండా ఘట్టి నిఘా ఉంచామన్నారు.

వైసీపీని గద్దె దింపుదాం..

విశాలాంధ్ర, బొమ్మనహాల్ .. రానున్న ఎన్నికల్లో ఆహంకార, నిరంకుశ వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదింపి ఇంటికి సాగనంపాలని టీడీపీ నాయకుడు సప్తగిరి సత్యనారాయణ అన్నారు. మంగళవారం బొమ్మనహాల్ మండలంలోని ఉంతకల్లు గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఈ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటువేసి కాల్వశ్రీనివాసులను గెలిపించాలని కోరారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం టీడీపీ, జనసేన, బీజేపీల పొత్తు చారిత్రకమైన నిర్ణయమని చెప్పారు. వైసీపీ పాలనలో రాష్ట్రం విధ్వంసం, ఆరాచకం తప్ప అభివృద్ధి మచ్చుకైన కానరాలేదన్నారు. కాల్వ శ్రీనివాసులు ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిస్తే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఒక్క ఛాన్స్ పేరుతో వైసీపీకి అవకాశం ఇచ్చి అభివృద్ధి లేకుండా పోయింది అన్నారు.

బూత్, క్లస్టర్ స్థాయి నాయకులతో సవితమ్మ సమీక్ష సమావేశం..

విశాలాంధ్ర పెనుకొండ : పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రొద్దం మండలం, పరిగి మండలం క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలతో పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికలు చాలా క్లిష్టంగా ఉంటాయని దొంగ ఓట్లు పడకుండా ప్రతి ఓటును ఓటు బ్యాంకుగా మార్చుకోవడం ఎటువంటి ఇబ్బందులు గురికాకుండా ఓట్లు వేయించుకునే బాధ్యత క్లస్టర్ మరియు బూతులు వస్తాయి ఇన్చార్జ్ అందరు బాధ్యత అని తెలిపారు ఏమైనా సమస్యలు వస్తే నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర, పెనుకొండ : పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలోని 14 వార్డు, 15 వార్డులో టీడీపీ, జనసేన నాయకులు మంగళవారం ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మళ్లీ ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు నాయుడిని చేసుకుంటేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని పెనుకొండ నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ అన్నారు. స్థానికులు అనేక సమస్యలను ఆమె దృష్టికి తీసుకు వచ్చారు. వార్డులలో డ్రైనేజీ సరిగా పనిచేయడం లేదని, బీడీ కార్మికులకు బతుకు తెరువు కష్టంగా ఉందని, మా బతుకుల మార్చడానికి కృషి చేయాలని కోరారు. సమస్యలను రాబోయే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలిపారు.

నాగబాబును కలిసిన జనసేన నేత

విశాలాంధ్ర-హిందూపురం : జనసేన పార్టీ ముఖ్య నాయకులు కొణిదెల నాగబాబు పిలుపుమేరకు మంగళవారం మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిశారు. పవన్ కళ్యాణ్ ఆదేశాలతో మిమ్మల్ని ఇక్కడికి పిలిపించడం జరిగిందని, పొత్తులో భాగంగా టీడీపీ, బీజేపీ పార్టీలతో కలసి పనిచేసి ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావడంకోసం, శక్తివంచన లేకుండా కృషిచేయాలని, హిందూపురం ఉమ్మడి అభ్యర్థి బాలకృష్ణ గెలుపుశ్రీకు కృషి చేయాలని, కష్టపడి పనిచేసే వారికి రానున్న రోజుల్లో పార్టీ మంచి గుర్తింపు ఇస్తుందని, ఇంచార్‌తో పాటు హిందూపురం జనసేన నాయకులకు నాగబాబు భరోసా ఇచ్చారు. ఇటీవల పార్టీ నాయకులపై అక్రమంగా పెట్టిన కేసులపైఅరా తీశారు. పార్టీ మీకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. సమావేశంలో హిందూపురం జనసేన నాయకులు చక్రవర్తి, కొల్లకుంట శేఖర్, చిన్నా ప్రవీణ్, లోకేష్, బాలాజీ పాల్గొన్నారు.

మంత్రి పెద్ద రెడ్డిని కలిసిన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్‌రెడ్డి

విశాలాంధ్ర, మడకశిర : మంత్రి పెద్దరెడ్డి రామచంద్రారెడ్డిని రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి తిరుపతిలో కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న ప్రచార తీరును మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అనుమానాలు సందేహాలకు తావు లేకుండా నేతలందరూ సమిష్టిగా కలిసి మడకశిర వైకాపా అభ్యర్థి ఈరలక్కప్పను గెలిపించాలని పేర్కొన్నారు.ఇటీవల మడకశిర నియోజకవర్గంలోని పలు మండలాల నేతలు మంత్రిని కలిసిన నేపథ్యంలో తాజాగా రవి శేఖర్ రెడ్డి కూడా మంత్రిని కలిసి స్థానిక పరిస్థితుల్ని వివరించారు. మడకశిర నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు పోకల అశోక్‌కుమార్ కూడా పాల్గొన్నారు.

ఘనంగా నాయకనహట్టి రథోత్సవం

విశాలాంధ్ర, రాయదుర్గం రూరల్ : సరిహద్దులో ఉన్న కర్ణాటక ప్రాంతంలోని వెలసిన నాయకనహట్టి తిప్పే రుద్రప్ప స్వామి బ్రహ్మ రథోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. ఆంధ్ర ప్రాంతంలోని కర్నూలు, అనంతపురం, మడకశిర, కళ్యాణ దుర్గం, రాయ దుర్గం ప్రాంతంలో కాకుండా, కర్ణాటక ప్రాంతంలోని బళ్ళారి, చేళ్లికేరా, చిత్రదుర్గం, తదితర గ్రామీణ ప్రాంతాల నుండి పెద్దఎత్తున ప్రజలు హాజరై స్వామి వారిని అత్యంత భక్తిశ్రద్ధలతో నందర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తారు. బ్రహ్మ రథోత్సవాలు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కర్ణాటక పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేశారు.

టీడీపీకి మద్దతుగా ప్రభంజనం

- పల్లె సమక్షంలో భారీగా చేరికలు
- ప్రత్యేక ఆకర్షణగా పల్లె సింధూర, కృష్ణ కిషోర్ రెడ్డి...

విశాలాంధ్ర, ఓబులదేవరచెరువు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరేందుకు పలువురు ముందుకు రావడంతో చేరికలు జన ప్రభంజనంగా అనిపించింది.మండల కేంద్రమైన ఓడీ చెరువులో మంగళవారం పల్లె రఘునాథ్ రెడ్డి,పుట్టపర్తి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి ఆమె భర్త పల్లె కృష్ణ కిషోర్ రెడ్డిల సమక్షంలో 200 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరాయి. ఈ సందర్భంగా పల్లె సింధూర, కృష్ణ కిషోర్‌రెడ్డి, పల్లె రఘునాథ్ రెడ్డిలు మాట్లాడుతూ.. ఇక్కడి ప్రజల ఆదరణ చూస్తుంటే రాబోవు ఎన్నికల్లో వైసీపీ చిత్తుగా ఓడీ గల్లంత కావడం ఖాయంగా అనిపిస్తోందన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన పోవాలంటే టీడీపీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసమే టీడీపీ, బీజేపీ, జనసేనలు ఉమ్మడిగా కలిసాయన్నారు. జనసేన నియోజకవర్గ అధ్యక్షుడు పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ... జనసేన టీడీపీ, బీజేపీ నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పుట్టపర్తి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్న రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా మనమందరం కలిసికట్టుగా ఉండి సింధూరను గెలిపించాలని పిలుపునిచ్చారు.పార్టీలో చేరిన వారిలో బొడ్డు జయన్న,శంకరాలతో పాటు పలువురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ జైచంద్ర మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్‌రెడ్డి నాయకులు చౌట కిష్టప్ప, సౌదీ నాగరాజుమ, ఎం.అరిఫ్ ఖాన్ జనసేన పార్టీ కన్వీనర్ మేక ఈశ్వర్ బీజేపీ మండల కన్వీనర్ రంగారెడ్డి టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.